**తేదీ: 04/05/2018**

**తుమ్‌కూర్ గ్రెన్ మర్చంట్స్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., తుమ్‌కూర్, కర్నాటకపై జరిమానా విధింపు**

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం** 1949 (**కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు**), సెక్షన్ 47(A) 1 (c) [సెక్షన్ 46 (4) **తో కలిపి**] **క్రింద తమకు దఖలు పరచిన అధికారాలతో, భారతీయ రిజర్వ్ బ్యాంక్**, తుమ్‌కూర్ గ్రెన్ మర్చంట్స్ **కో ఆపరేటివ్ బ్యాంకు లి.**, తుమ్‌కూర్, కర్నాటకపై, రూ.5,00,000 (ఐదు లక్షల **రూపాయిలు**) **నగదు జరిమానా విధించినది.** భారతీయ రిజర్వ్ బ్యాంక్ జులై 1, 2015 తేదీ, మాస్టర్ సర్క్యులర్ DBR.AML.BC. No. 15/14.01.001/2015-16, పేరా 3. 2. 2.IV.D లో, మీ వినియోగదారుని తెలుసుకోండి (కెవైసి, KYC) నిబంధనలు, ఏంటి మనీ లాండరింగ్ ప్రమాణాలు (ఏఎమ్ఎల్, AML) కంబాటింగ్ ఆఫ్ ఫైనాన్సింగ్ ఆఫ్ ఫైనాన్షియల్ టెర్రరిజం (సిఎఫ్టి, CFT), PMLA, 2002 (పిఎమ్ఎల్ఏ, 2002) కర్తవ్యాలకు సంబంధించి జారీ చేసిన ఆదేశాలు / మార్గదర్శకాలు ఉల్లంఘించిన కారణంగా, ఈ జరిమానా విధించబడినది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్, తుమ్‌కూర్ గ్రెన్ మర్చంట్స్ కో-**ఆపరేటివ్ బ్యాంకుకు, షోకాజ్ నోటీస్ జారీ చేసినది. దీనికి జవాబుగా బ్యాంక్**, వ్రాతపూర్వక జవాబు ఇచ్చినది. **ఈ విషయమైన నిజానిజాలు, బ్యాంక్ ఇచ్చిన జవాబు, పరిశీలించిన పిమ్మట, ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవే నని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.**

**అజిత్ ప్రసాద్**

**పత్రికా ప్రకటన: 2017-2018/2912** **అసిస్టెంట్ అడ్వైజర్**